ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

బుధవారం 13-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 332 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## అమరావతి పనుల్లో వేగం

### త్వరలో జీఏడీకి ప్రభుత్వ భవనాలు: మంత్రి నారాయణ



రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ మంగళవారం కీలక ప్రకటన చేశారు. అమరావతిలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, మూడు షిఫ్టుల్లో పనులను కొనసాగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు కావాలనే అమరావతి ప్రాజెక్ట్ పై రాజకీయ కుట్రలు చేస్తున్నాయని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

అలాగే రైతులకు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియపై స్పష్టతనిస్తూ, ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన రైతుల్లో ఇప్పటి వరకు 98.06 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి తెలిపారు. ఇంకా కేవలం 674 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు ఇవ్వాల్సి ఉందని, అది కూడా కోర్టు కేసులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉందని వివరించారు.

## రైతులకు ఇబ్బంది కలిగితే సహించబోం

### కలెక్టర్లపైనా చర్యలు తప్పవు: సీఎం రేవంత్

- ధాన్యం సేకరణలో వేగం పెంచాలి
- రవాణా ఆలస్యంపై కఠిన చర్యలు
- కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాల కల్పన
- ప్రతి గింజ కొనుగోలే లక్ష్యం
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ
- 24 గంటల్లో ధాన్యం తరలింపు
- అకాల వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు



## వాహనదారులకు షాక్

### పెట్రోల్ ధర పెంపుపై కేంద్ర మంత్రి బిగ్ హింట్



అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు బ్యారెల్ 105 డాలర్లు దాటి దూసుకుపోతున్న నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు యోచిస్తున్నాయని ప్రచారం జరుగుతున్న వేళ పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి సంచలన వ్యాఖ్యలు చేశారు.దేశంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, ఎల్పీజీ ఉత్పత్తిని పెంచామన్నారు.

## తెలంగాణపై నిప్పుల వర్షం

## 14 నుంచి ఎండల మోత

- 47 డిగ్రీల హెచ్చరిక
- రాష్ట్రానికి రెడ్ అలర్ట్
- ఉత్తర తెలంగాణ అల్లాడే ఎండలు
- వడగాల్పుల తీవ్ర హెచ్చరిక
- హైదరాబాద్‌లో 44 డిగ్రీలు
- మధ్యాహ్నం బయటకు రావొద్దు
- వడదెబ్బపై అప్రమత్తం
- చిన్నారులు, వృద్ధులకు జాగ్రత్త
- నీరు ఎక్కువగా తాగండి
- హీట్‌వేవ్ ప్లాన్ అమలు
- ఉపాధి పనులకు ఆంక్షలు



తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. మే 14వ తేదీ నుంచి మే 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా కురిసిన అకాల వర్షాల వల్ల కాస్త ఉపశమనం లభించినప్పటికీ.. ఇకపై భానుడి భగభగలు రెట్టింపు కానున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. ప్రధానంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరనుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్ దాటే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కుమురం భీమ్ ఆసిఫాబాద్ వంటి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలలను రెడ్ మార్క్ జిల్లాల జాబితాలో చేర్చారు. ఈ ప్రాంతాల్లో మే 14 నుండి వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంటుందన్నారు. గాలిలో తేమ శాతం తగ్గి, పొడి గాలులు వీయటం వల్ల వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇక భాగ్యనగర ప్రజలకు కూడా ఊరట లేదు

మిగతాది 2 లో..

## మెడికల్ విద్యార్థుల ఆశలు ఆవిరి

### నీట్ (యూజీ)-2026 పరీక్ష రద్దు




దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్న నీట్ యూజీ- 2026 పరీక్షపై కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మే 3న జరిగిన పరీక్షను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

## హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్..

### ఊరట లభించేనా?



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బండి భగీరథ్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడంతో పోలీసులు ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఒక మైనర్ బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించారనే ఫిర్యాదుతో ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కేసు రాజకీయంగా, సామాజికంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.

## 'బీజేపీ-ఈసీ చోర్ బజార్'

### బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై రాహుల్ ఆరోపణలు



పశ్చిమ బెంగాల్ రాజకీయాలు ఆసక్తిని రేపుతున్నాయి. కొత్తగా కొలువు దీరిన సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న చర్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా పని చేసిన మనోజ్ అగర్వాల్ ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించడం రాజకీయంగా రచ్చకు కారణం అవుతోంది.ఈ నియామకంపై ఇప్పటికే టీఎంసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా తాజాగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ చర్యను 'బీజేపీ-ఈసీ చోర్ బజార్' గా అభివర్ణించారు.

## వరుసగా మూడోసారి


### అస్సాం సీఎంగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారం



హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారంతో అస్సాం రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. గౌహతిలోని ఖానాపరాలో మంగళవారం జరిగిన అట్టహాసమైన వేడుకలో హిమంత బిశ్వ శర్మ అస్సాం ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణం చేయించారు.బిశ్వ శర్మ తో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా , చరణ్ బోరో, అజంతా నియోగ్ వంటి కీలక నేతలు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ నేత రంజిత్ దాస్‌ను అసెంబ్లీ స్పీకర్ అభ్యర్థిగా ఎంపిక చేశారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 13-05-2026

# తెలంగాణపై నిప్పుల వర్షం 14 నుంచి ఎండల మోత




**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. మే 14వ తేదీ నుంచి మే 21వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. గడిచిన కొద్ది రోజులుగా కురిసిన అకాల వర్షాల వల్ల కాస్త ఉపశమనం లభించినప్పటికీ.. ఇకపై భానుడి భగభగలు రెట్టింపు కానున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ వెల్లడించారు. ప్రధానంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరనుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్ దాటే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రధానంగా ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కుమురం భీమ్ ఆసిఫాబాద్ వంటి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలలను రెడ్ మార్క్ జిల్లాల జాబితాలో చేర్చారు. ఈ ప్రాంతాల్లో మే 14 నుండి వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంటుందన్నారు. గాలిలో తేమ శాతం తగ్గి, పొడి గాలులు వీయటం వల్ల వడదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇక భాగ్యనగర ప్రజలకు కూడా ఊరట లేదు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకపోవడమే శ్రేయస్కరమని సూచిస్న్తున్నారు.

తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంటున్నారు. దాహం వేయకపోయినా ప్రతి గంటకు నీరు తాగుతూ ఉండాలని.. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్, నిమ్మరసం వంటి పానీయాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ స్థాయిని కాపాడుతాయని సూచిస్తున్నారు. మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని, కెఫీన్ ఉండే కాఫీ, టీ, ఆల్కహాల్‌ను దూరంగా ఉండాలంటున్నారు. లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలని.. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా కళ్లద్దాలను వాడటం మర్చిపోవద్దని చెబుతున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళ ప్రయాణాలు చేయవద్దని.. ఒకవేళ బయట ఉన్నప్పుడు తల తిరగడం, వాంతులు లేదా నీరసం అనిపిస్తే వెంటనే నీడకు చేరుకోవాలని సూచిస్తున్నారు.

కాగా, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఆయా జిల్లాల్లో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తోంది. మధ్యాహ్నం వేళ ఉపాధి హామీ పనులు నిర్వహించకూడదని, ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఈ వారం రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తమిళనాడులో పొలిటికల్ సెన్సేషన్..

## ఏఐఏడీఎంకే చీలిక, 150కి చేరిన సీఎం విజయ్ బలం



**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** తమిళనాడు రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్షం ఏఐఏడీఎంకే లో ఆ పార్టీ సీనియర్ నేత షణ్ముగం తిరుగుబాటు బావుటా ఎగురవేస్తూ, తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి సీఎం విజయ్, టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తున్నట్లుగా వెల్లడించారు. అయితే, షణ్ముగం వెంట దాదాపు 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే ఆయన తన మద్దతుదారులతో సమావేశమై ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. నేడు అసెంబ్లీలో జరగనున్న ఫ్లోర్ టెస్ట్‌లో సీఎం విజయ్‌కు అనుకూలంగా ఓటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో విజయ్ మెజారిటీ మార్కు ఒక్కసారిగా 150కి చేరనుంది.

విజయ్ సర్కార్ సేఫ్..

సీఎం బాధ్యతలు చేపట్టిన విజయ్‌కు సొంత పార్టీ బలం తక్కువగా ఉందన్న విమర్శల నేపథ్యంలో ఏఐఏడీఎంకే నుంచి వస్తున్న ఈ మద్దతు ఆయనకు కొండంత బలాన్ని ఇస్తోంది. మరోవైపు, ఈ చీలికతో మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి నాయకత్వంలోని ఏఐఏడీఎంకే తీవ్ర సంక్షోభంలో పడింది.


# భారత వృద్ధి రేటు మరింత కుదించిన మూడీస్.. 6 శాతానికే పరిమితం

**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత ఆర్థిక వృద్ధి అంచనాలను మరింత కుదించడం దేశీయ ఆర్థిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. గతంలో భారత జీడీపీ వృద్ధిని 6.8 శాతంగా అంచనా వేసిన మూడీస్, తాజా నివేదికలో దానిని 6.0 శాతానికి కుదించింది. అంటే దాదాపు 0.8 శాతం మేర కోత విధించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మాత్రం వృద్ధి రేటు 7.6 శాతంగా బలంగా ఉంటుందని అంచనా వేసింది. వృద్ధి అంచనాలు తగ్గించినప్పటికీ, జీ20 దేశాలన్నింటిలోనూ భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని మూడీస్ స్పష్టం చేయడం కొంత సానుకూల అంశం.

ఈ వృద్ధి అంచనాల కోతకు ప్రధానంగా అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కారణమని మూడీస్ విశ్లేషించింది. ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో నెలకొన్న అనిశ్చితి వల్ల ముడిచమురు ధరలు పెరగడం భారత ఆర్థిక వ్యవస్థపై భారంగా మారింది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి, పరిశ్రమల ఇన్‌పుట్ వ్యయం భారమవ్వడమే కాకుండా, సాధారణ ప్రజల ప్రైవేట్ వినియోగం కూడా తగ్గుముఖం పట్టింది. ముడిచమురు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే భారత్ వంటి దేశాలకు, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా ఖర్చవుతుంది, ఇది నేరుగా దేశ వాణిజ్య లోటుపై ప్రభావం చూపుతోంది. అంతేకాదు ఇటీవల ఎస్అండ్‌పీ గ్లోబల్, ఏడీబీ కూడా భారత వృద్ధి రేటు గణనీయంగా పడిపోనుందని అంచనా వేసాయి.

# సీఎం విజయ్ సంచలన నిర్ణయం.. ఏకంగా

## 717 వైన్ షాపుల మూసివేత


செய்தி வெளியீடு எண்: 007 நாள்: 12.05.2026

செய்தி வெளியீடு

**பொதுமக்கள் நலன் கருதி வழிபாட்டுத்தலங்கள், கல்வி நிறுவனங்கள் மற்றும் பேருந்து நிலையங்கள் அருகிலிருந்து 500 மீட்டர் வரை அமைந்துள்ள 717 மதுபான சில்லறை விற்பனைக் கடைகளை இரண்டு வாரத்திற்குள் மூடுமாறு மாண்புமிகு தமிழ்நாடு முதலமைச்சர் திரு ச. ஜோசப் விஜய் அவர்கள் உத்தரவு**

தமிழ்நாடு மாநில வாணிபக் கழகத்தால் 4,765 மதுபான சில்லறை விற்பனைக் கடைகள் தற்போது நடத்தப்பட்டு வருகிறது. அதில், வழிபாட்டுத்தலங்கள், கல்வி நிறுவனங்கள் மற்றும் பேருந்து நிலையங்கள் அருகிலிருந்து 500 மீட்டர் வரை அமைந்துள்ள கடைகளை ஆய்வு செய்து கண்டறியுமாறு மாண்புமிகு தமிழ்நாடு முதலமைச்சர் திரு. ச. ஜோசப் விஜய் அவர்களால் உத்தரவிடப்பட்டது. மேற்படி ஆணைக்கிணங்க இந்த மூன்று இனங்களில் 717 மதுபான சில்லறை விற்பனைக் கடைகள் செயல்பட்டு வருவது கண்டறியப்பட்டது.

பொதுமக்கள் நலனைக் கருத்தில்கொண்டு வழிபாட்டுத்தலங்கள் அருகிலுள்ள 276 கடைகள், கல்வி நிறுவனங்கள் அருகிலுள்ள 186 கடைகள் மற்றும் பேருந்து நிலையங்கள் அருகிலுள்ள 255 கடைகள் என மொத்தம் 717 மதுபான சில்லறை விற்பனைக் கடைகளை அடுத்த இரண்டு வாரத்திற்குள் மூடுமாறு மாண்புமிகு தமிழ்நாடு முதலமைச்சர் திரு. ச. ஜோசப் விஜய் அவர்கள் உத்தரவிட்டுள்ளார்.

****************

வெளியீடு: இயக்குநர், செய்தி மக்கள் தொடர்புத்துறை, சென்னை-9

அரசின் செய்திகளை உடனுக்குடன் தெரிந்துகொள்ள:
tndiprnews tndipr tndipr TN DIPR www.dipr.tn.gov.in TNDIPR, Govt.of Tamil Nadu

**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మూడో రోజే తలపతి విజయ్ ప్రజా సక్షేమం కోసం మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా, ప్రజలకు అసౌకర్యంగా ఉన్న 717 వైన్ షాపులను రాబోయే 2 వారాల్లోగా మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉన్నవి, ఆలయాలు, చర్చిలు, మసీదులకు దగ్గరగా ఉన్నవి, ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే 500 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలను తక్షణమే తొలగించా ఆర్డర్స్ వెలువడ్డాయి.

కాగా, తమిళనాడు రాష్ట్ర వాణిజ్య సంస్థ ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో 4,765 మద్యం దుకాణాలు నడుస్తున్నాయి. అందులో నిబంధనలు విరుద్ధంగా 717 మద్యం దుకాణాలు నడుస్తున్నట్లుగా గుర్తించారు. వాటన్నింటినీ 2 వారాలు అంటే 14 రోజుల వ్యవధిలో పూర్తిగా మూసివేయించాలని సీఎం విజయ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# వాహనదారులకు షాక్

## పెట్రోల్ ధర పెంపుపై కేంద్ర మంత్రి బిగ్ హింట్

మొదటి పేజీ తరువాయి



ఉత్పత్తిని రోజుకు 36,000 టన్నుల నుంచి 54,000 టన్నులకు చేర్చినట్లు వెల్లడించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తట్టుకోవడానికి ప్రధాని మోదీ పిలుపు ఓ మేల్కొలుపు అని 69 రోజులకు సరిపడా ముడి చమురు, 45 రోజులకు సరిపడా ఎల్పీజీ స్టాక్ ఉందన్నారు. సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్ 2026లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ధరలు పెరగవని నేను చెప్పడం లేదు:

ఇటీవల ముగిసిన రాష్ట్ర ఎన్నికల కారణంగా ప్రభుత్వం ధరల సవరణను వాయిదా వేసిందని ఎన్నికలు ముగిసిపోవడంతో ఇక ధరలు పెంచబోతోందనే వాదనను ఆయన తోసిపుచ్చారు. మేము సవాలును ఒక అవకాశంగా మార్చుకున్నాం. గత నాలుగేళ్లుగా మేము ధరలను పెంచలేదు. ధరలు పెరగవని నేను చెప్పడం లేదు కానీ ధరలకు, ఎన్నికలకు సంబంధం లేదని చెబుతున్నాను అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రోజుకు రూ.1,000 కోట్లు నష్టపోతున్నాయని మంత్రి అన్నారు. ఈ సంస్థలు వసూళ్ల కింద రూ. 198,000 కోట్లు సంపాదిస్తున్నాయని, ఈ త్రైమాసికంలో నష్టాలు రూ. 1 లక్ష కోట్లుగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఈ నెల 15 లోగా పెట్రోల్ ధరలు పెరిగే అవకాశం ఉందని లీటర్ కు ఏకంగా రూ. 5 వరకు పెంచే చాన్స్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్.. ఊరట లభించేనా?



**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఇటీవల హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బండి భగీరథ్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడంతో పోలీసులు ఆయనపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఒక మైనర్ బాలిక పట్ల అనుచితంగా ప్రవర్తించారనే ఫిర్యాదుతో ఈ కేసు నమోదైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కేసు రాజకీయంగా, సామాజికంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది.

హైకోర్టులో పిటిషన్..

పోలీసులు తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందన్న ఉద్దేశంతో భగీరథ్ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదని, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని ఆయన న్యాయస్థానాన్ని కోరారు. బండి భగీరథ్ దాఖలు చేసిన ఈ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సానుకూలంగా స్పందించింది. దీనిపై పూర్తిస్థాయి విచారణను గురువారం చేపట్టనున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. పోలీసుల తరపున వాదనలు విన్న తర్వాత కోర్టు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ కేసులో హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

# మెడికల్ విద్యార్థుల ఆశలు ఆవిరి

## నీట్ (యూజీ)-2026 పరీక్ష రద్దు

మొదటి పేజీ తరువాయి

రాజస్థాన్‌లో పేపర్ లీక్ అయినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పరీక్ష పారదర్శకతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది.

కాగా, మే 3న నిర్వహించిన నీట్ పరీక్షకు సంబంధించి 'గెస్ పేపర్' లీక్ అయిందనే వార్తలు రాజస్థాన్‌లో కలకలం రేపాయి. దర్యాప్తు సంస్థల నుంచి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. పరీక్షా ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దీంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరీక్షను రద్దు చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్ణయించింది. ఈ పేపర్ లీక్ వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవడానికి కేసును సీబీఐకి అప్పగించారు. రద్దు చేసిన పరీక్షను త్వరలోనే తిరిగి నిర్వహించనున్నారు. ఇక పరీక్ష కొత్త తేదీలను ఎన్‌టీఏ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించనుంది. అయితే, రీ-ఎగ్జామ్ కోసం విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ తెలిపింది. పాత హాల్‌టికెట్లు, కొత్త అడ్మిట్ కార్డుల ద్వారా ఎలాంటి అదనపు రుసుము లేకుండా అభ్యర్థులు పరీక్షకు హాజరుకావొచ్చని అధికారులు తెలిపారు.

విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన..

పరీక్ష రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులు ఈ నిర్ణయంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే, అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతోనే మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యార్థులు వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక ప్రకటనలనే అనుసరించాలని సూచించింది.

# 'బీజేపీ-ఈసీ చోర్ బజార్'...బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై రాహుల్ ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి



ఎక్స్ వేదికగా పోస్టును షేర్ చేస్తూ ఎన్నికల సంఘానికి, బీజేపీ కుమ్మక్కు అయ్యాయని దొంగతనం ఎంత పెద్దదైతే ప్రతిఫలం అంత పెద్దదిగా ఉంటుందన్నారు.

టీఎంసీ ఆగ్రహం:

ఈ నియామకంపై తృణమూల్ కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది సిగ్గుచేటు చర్యగా అభివర్ణించారు. ఎన్నికల కమిషన్, బీజేపీ కలిసి బెంగాల్ ఎన్నికలను దొంగిలించారని ఇందుకు ఇదే నిదర్శనం అని అని మండిపడ్డారు. ఈ చర్యతో ఈ ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని ఎవరైనా విశ్వసిస్తారా అని టీఎంకే నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రతిపక్షాల విమర్శలను బీజేపీ తిప్పికొడుతోంది. గతంలో మమతా బెనర్జీ ప్రభుత్వం అర్హత ఉన్న సీనియర్లను కాదని తనకు నచ్చిన వారికి పదవులు ఇచ్చి బ్యూరోక్రసినీ భ్రష్టు పట్టించారని దుయ్యబట్టింది. మనోజ్ అగర్వాల్ ను మెరిట్ ప్రాతిపదికననే నియమించినట్లు బీజేపీ స్పష్టం చేసింది.

# వరుసగా మూడోసారి...అస్సాం సీఎంగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారం



**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారంతో అస్సాం రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. గౌహతిలోని ఖానాపరాలో నేడు (మే 12, 2026) జరిగిన అట్టహాసమైన వేడుకలో హిమంత బిశ్వ శర్మ అస్సాం ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణం చేయించారు. బిశ్వ శర్మ తో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా , చరణ్ బోరో, అజంతా నియోగ్ వంటి కీలక నేతలు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. సీనియర్ నేత రంజిత్ దాస్‌ను అసెంబ్లీ స్పీకర్ అభ్యర్థిగా ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమం దేశంలోని అగ్రనేతల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్ (యూపీ), నారా చంద్రబాబు నాయుడు (ఏపీ), నెయిఫియు రియో (నాగాలాండ్) సహా ఎన్డీయే కూటమికి చెందిన ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ వేడుకలో పాల్గొని హిమంత బిశ్వ శర్మకు అభినందనలు తెలిపారు. 126 స్థానాలున్న అస్సాం అసెంబ్లీలో ఎన్డీయే కూటమి 102 స్థానాల భారీ మెజారిటీతో విజయం సాధించిన నేపథ్యంలో, ఈ విజయోత్సవ సభ అస్సాం అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికిందని నేతలు కొనియాడారు.

# అమరావతి పనుల్లో వేగం.. త్వరలో జీఏడీకి ప్రభుత్వ భవనాలు: మంత్రి నారాయణ



**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం** రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ మంగళవారం కీలక ప్రకటన చేశారు. అమరావతిలో అభివృద్ధి పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, మూడు షిఫ్టుల్లో పనులను కొనసాగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు కావాలనే అమరావతి ప్రాజెక్ట్ పై రాజకీయ కుట్రలు చేస్తున్నాయని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

అలాగే రైతులకు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియపై స్పష్టతనిస్తూ, ల్యాండ్ పూలింగ్ కింద భూమిలిచ్చిన రైతుల్లో ఇప్పటి వరకు 98.06 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని మంత్రి తెలిపారు. ఇంకా కేవలం 674 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు ఇవ్వాల్సి ఉందని, అది కూడా కోర్టు కేసులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉందని వివరించారు. ప్లాట్ల కేటాయింపు అంతా అత్యంత పారదర్శకంగా లాటరీ పద్ధతిలో జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

అమరావతిలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు, న్యాయమూర్తుల కోసం నిర్మిస్తున్న నివాస భవనాలు తుది దశకు చేరుకున్నాయని నారాయణ పేర్కొన్నారు. మే నెలాఖరు నాటికి దాదాపు 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయని, ఫినిషింగ్ పనులు పూర్తి కాగానే వాటన్నింటినీ సాధారణ పరిపాలన శాఖ కు అప్పగిస్తామని వెల్లడించారు. రాజధాని నిర్మాణాన్ని మూడు దశల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఆంధ్రుల కలల రాజధానిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# రైతులకు ఇబ్బంది కలిగితే సహించబోం కలెక్టర్లపైనా చర్యలు తప్పవు: సీఎం రేవంత్



**న్యూస్ డెస్క్, 12 మే (ఇది కదా నిజం ):** తెలంగాణలో యాసంగి పంట కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మంగళవారం సెక్రటేరియట్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధాన్యం సేకరణ ప్రక్రియను సమీక్షించారు. పాఠశాలలు దేశ భవిష్యత్తుకు వేదికలైతే.. వ్యవసాయం దేశానికి వెన్నెముక అని.. రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి చూసే పరిస్థితి ఉండకూడదన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఏ చిన్న పొరపాటు జరిగినా.. అది రైతులపై ఆర్థిక భారాన్ని మోపుతుందని కాబట్టి ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సీఎం ఆదేశించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎక్కడా రాజీ పడకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా రైతులకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించడంతో పాటు, ధాన్యం తూకం వేయడానికి అవసరమైన గన్నీ బ్యాగులు, విద్యుత్ కాటా యంత్రాలు, హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొక్కజొన్న సాగు ఎక్కువగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని జిల్లా కలెక్టర్లే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. అధికారులు కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా.. కళ్లాల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ధాన్యం సేకరణలో ప్రధాన అడ్డంకిగా మారుతున్న రవాణా సమస్యపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల్లోగా గోడౌన్లకు తరలించాల్సిందేనని డెడ్ లైన్ విధించారు. ఒప్పందం చేసుకున్న ప్రకారం లారీలను పంపని రవాణా కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా.. వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ధాన్యం తడిసిపోయినా లేదా రైతులకు నష్టం వాటిల్లినా ఆ భారాన్ని ప్రభుత్వం భరించదని నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. రవాణా శాఖ కమిషనర్‌తో మాట్లాడి.. అదనపు వాహనాల అవసరం ఉంటే వెంటనే సమకూర్చుకోవాలని కలెక్టర్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు.

రాష్ట్రంలో ధాన్యం నిల్వ సామర్థ్యంపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. గోడౌన్లు నిండిపోయిన ప్రాంతాల్లో ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. రైతుబజార్లు, కమ్యూనిటీ హాళ్లు, ఫంక్షన్ హాళ్లను తాత్కాలికంగా ధాన్యం నిల్వ కేంద్రాలుగా మార్చుకోవాలని చెప్పారు. అకాల వర్షాల ముప్పు ఉన్నందున ధాన్యంపై టార్పాలిన్లు కప్పేలా చూడాలని ఏ దశలోనూ ధాన్యం నిల్వలు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మొత్తం ప్రక్రియపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రోజువారీ నివేదికలు పంపాలని, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# యాదగిరిగుట్టలో ధాన్యం బస్తాలు తగలబెట్టి బిఆర్ఎస్ నిరసన



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య నేతృత్వంలో కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకున్న నాయకులు, రైతులు ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ధాన్యం బస్తాలను తగలబెట్టారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ధాన్యం సేకరణ సజావుగా సాగేదని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ, కక్షపూరిత నిర్ణయాలతో వారిని ఆందోళనకు గురి చేస్తోందని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు కేవలం ఫోటోలకు పోజులు ఇవ్వడానికే పరిమితమయ్యారని, క్షేత్రస్థాయిలో రైతులకు ఒరిగేదేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి తిరుమలా దేవి ఈరోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జ్ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేద మండపం వద్ద వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ భవాని శంకర్ న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని మరియు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## యాదగిరిగుట్టలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

### లక్ష తమలపాకులతో ఆంజనేయుడికి అర్చన



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కొండపైన హనుమత్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కొండపైన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు పుష్కరిణి వద్ద ఉన్న స్వామివారికి ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణలు గావించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేడుకల్లో భాగంగా హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం మరియు వేద పఠనంతో క్షేత్రమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ముఖ్యంగా స్వామివారికి నిర్వహించిన 'లక్ష తమలపాకుల అర్చన' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మహామంగళహారతి ఇచ్చి, భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి (జూ) శ్రీ భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త శ్రీ బి. నరసింహమూర్తి, ప్రధాన అర్చకులు, అర్చక బృందం, వేద పండితులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ తీరు విస్మయం కలిగిస్తోంది

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫైర్




ఇది కద నిజం,హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడిపై నమోదైన పోక్సో కేసు వ్యవహారంలో వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విస్మయం కలిగిస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సీఎల్పీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉండి, తన కుమారుడిపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా సంజయ్ మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. "హనీ ట్రాప్" పేరుతో కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, నిజంగా తన కుమారుడు నిర్దోషి అయితే భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బండి భగీరథ్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోందని, క్రమశిక్షణ గల నాయకుడైతే వెంటనే తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని హితవు పలికారు. నిత్యం శ్రీరాముడి సుగుణాల గురించి మాట్లాడే బండి సంజయ్, ఆ విలువలను తన కుటుంబంలో అమలు చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. గతంలోనూ భగీరథ్ ప్రవర్తనపై అనేక వీడియోలు వైరల్ అయ్యాయని గుర్తు చేస్తూ లైంగిక వేధింపుల వంటి తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు కేసును మళ్లించేందుకు బాధితులను బెదిరించడం, మీడియా మేనేజ్‌మెంట్ చేయడం సరికాదని దుయ్యబట్టారు. నీతి సూత్రాలు కేవలం ఇతరులకు చెప్పడానికే కాదు, స్వయంగా ఆచరించాలని ఆయన స్పష్టం చేశారు.

## చంద్రశేఖర్ కు ఎంపీ రవిచంద్ర నివాళి



గాయత్రి గ్రానైట్ కంపెనీ మాజీ మేనేజర్ చంద్ర శేఖర్ సింగ్ (సిఎస్) కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం నివాళులు అర్పించారు. గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన సిఎస్ మృత దేహాన్ని ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల బ్లూ సీ విల్లాలోని ఆయన నివాసం లో ఉంచారు. ఎంపీ రవిచంద్ర, సతీమణి విజయలక్ష్మి, సోదరుడు వద్దిరాజు కిషన్ తదితరులు సిఎస్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి ప్రకటించారు. ఎంపీ రవిచంద్ర తో పాటు ప్రముఖులు అర్జెసి కృష్ణ, శాఖమూరి రమేష్, పారా నాగేశ్వరరావు, పారుపల్లి ఉషాకిరణ్, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ సింగ్, ఎంపీ రవిచంద్ర తనయులు వద్దిరాజు శ్రీనివాస్, సాయి నిఖిల్, నాగరాజు, కంపెనీ సిబ్బంది తదితరులు చంద్రశేఖర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



ఇది కద నిజం, ఆలేరు: యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, రానున్న రోజుల్లో తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నట్లు ఆయన వెల్లడించారు.


# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కృషితో మదర్ డెయిరికి భారీ ప్రోత్సహం

### మదర్ డెయిరీ అభివృద్ధికి కీలక ఒప్పందం

### పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: విప్ బీర్ల అయిలయ్య



ఇది కద నిజం, హైదరాబాద్: మదర్ డెయిరీ అభివృద్ధి మరియు పాడి రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) మరియు మదర్ డెయిరీ సంస్థ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటీ శ్రీహరి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఇలాంబర్తి , మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, అలాగే ఎన్డీడీబీ సంస్థకు చెందిన సీనియర్ జనరల్ మేనేజర్ డాక్టర్ శ్రీధర్ , సౌత్ రీజినల్ హెడ్ ఆర్మీ జకబ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేష్ కుమార్ పాల్గొని విస్తృతంగా చర్చలు జరిపారు. అనంతరం పరస్పర సహకార ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటీ శ్రీహరి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య పాత్ర పోషించారు. వారి సమన్వయంతో పాడి రైతులకు మెరుగైన అవకాశాలు కల్పించడం, పాల ఉత్పత్తి రంగాన్ని బలోపేతం చేయడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు అధికారులు మదర్ డెయిరీ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల చెక్కును మంత్రి వాకిటీ శ్రీహరి మరియు విప్ బీర్ల అయిలయ్య చేతుల మీదుగా మదర్ డెయిరీ ప్రతినిధులకు అందజేశారు. ఈ నిధులతో పాల సేకరణ కేంద్రాల విస్తరణ, శీతలీకరణ కేంద్రాల ఆధునీకరణ, రైతులకు సాంకేతిక సౌకర్యాల కల్పన, పాడి పరిశ్రమ విస్తరణ, అలాగే పెండింగ్‌లో ఉన్న రైతుల బిల్లుల చెల్లింపులు వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా పాడి రైతులకు ఆర్థికంగా మరింత లాభం చేకూరడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.




ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ "తెలంగాణలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. పాడి రైతులు ఆర్థికంగా బలపడాలంటే పాల ఉత్పత్తి రంగాన్ని ఆధునికీకరించడం అత్యంత అవసరం. ఎన్డీడీబీ మరియు మదర్ డెయిరీ మధ్య కుదిరిన ఈ ఒప్పందం రైతులకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు సమయానికి బిల్లులు చెల్లించడం, పాల సేకరణను పెంచడం, ఆధునిక సదుపాయాలు కల్పించడం ద్వారా పాడి రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి యువతకు కూడా ప్రయోజనం చేకూరుతుంది" అని పేర్కొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

## ప్రధాని మోడీ రాజీనామా చేయాలని జంగయ్య డిమాండ్

ఇది కద నిజం: దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడం అత్యంత దురదృష్టకరమని, దీనికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, పేపర్ లీకేజీల వల్ల వారి శ్రమ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వరుసగా పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి చోటుచేసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. కేవలం నీట్ మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా అనేక పోటీ పరీక్షలు లీక్ అవ్వడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని జంగయ్య మండిపడ్డారు.



విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ విధానాన్ని వెంటనే నిలిపివేసి, లీకేజీకి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించకుంటే దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివ, ప్రశాంత్, శ్రీను నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు రక్షణ లేదు


## జిఎస్పి రాష్ట్ర నాయకులు, పాయం సత్యనారాయణ, పూనెం సాయి



ఇది కద నిజం: మే12: ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం ఆదివాసుల పై దాడులకి పాల్పడు తున్నగిరిజనేతరుల పై కేసులు నమోదు చేయాలనీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నిందితులను వెంటనే రిమాండ్ చేయాలనీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఆదివాసులకి అన్యాయం జరుగుతుందని,గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పాయం సత్యనారాయణ,పూనెం సాయి దొర ఆవేదన వ్యక్తం చేసారు.మంగళవారం నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ సంఘం అత్యవసర సమావేశంలో జిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ ఆదివాసులపై గిరిజనేతరులు దాడులు చేస్తున్నప్పటికీ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో కొంత లొసుగులు తెలుసుకొని కేసులో శిక్ష తగ్గించే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. షెడ్యూల్ (తెగలు)మరియు షెడ్యూల్ కులాల రక్షణ కోసం, అట్రాసిటీ నిరోధక చట్టం,1989 రూపొందించారని ఈ చట్టాలను అధికారులు గౌరవించాలని అన్నారు.ఆదివాసులపై దాడులకు పాల్పడుతున్న టువంటి గిరిజనేతరులని,అధికారులు వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషిస్తే దాడులు చేస్తే గొండ్వానా సంక్షేమ పరిషత్ సహించబోదని తెలిపారు.ఆదివాసులకి అధికారుల పక్షాన న్యాయం జరగకపోతే ప్రధాన రహదారిపై రాస్తారోకులు నిర్వహిస్తామని తెలిపారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో అధికారులు జాప్యం జరగకుండా నిందితులకు కఠిన శిక్షలు విధించాలని కోరారు.ఈయొక్క కార్యక్రమంలో ఆదివాసి నాయకులు ఇరుప ప్రకాష్, పూనెం వరప్రసాద్, రవి, అశోక్, బన్ని, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్

## నాలుగేళ్ల బంధానికి గుడ్ బై




బాలీవుడ్ గ్లామర్ బ్యూటీ మౌనీ రాయ్ ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఒకవైపు వరుస ప్రాజెక్టులతో కెరీర్‌లో దూసుకుపోతున్న ఈ అమ్మడు, మరోవైపు తన వైవాహిక బంధం ముగిసిపోతుందనే పుకార్లతో వార్తల్లో నిలుస్తున్నారు. 2022 జనవరిలో గోవా వేదికగా తన ప్రియుడు సూరజ్ నంబియార్‌ను మౌనీ రాయ్ ఎంతో అట్టహాసంగా పెళ్లి చేసుకున్నారు. అయితే, వీరి నాలుగేళ్ల బంధానికి ఇప్పుడు బ్రేక్ పడబోతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి ప్రధాన కారణం.. వీరిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడమే. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే మౌనీ, గత కొద్ది కాలంగా భర్తతో కలిసి ఉన్న ఫోటోలను పోస్ట్ చేయడం లేదు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సూరజ్ తన ఇన్‌స్టా ఖాతా నుండి వారి పెళ్లి ఫోటోలను కూడా డిలీట్ చేశారు.

ఈ పరిణామాలన్నీ చూస్తుంటే వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయనే వార్తలకు బలం చేకూరుతోంది. ఇప్పటివరకు ఈ విడాకుల రూమర్లపై వీరిద్దరూ స్పందించకపోవడం గమనార్హం. వ్యక్తిగత జీవితంలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, మౌనీ రాయ్ తన ప్రొఫెషనల్ లైఫ్‌పై ఫుల్ ఫోకస్ పెడుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'లో మౌనీ రాయ్ ఒక స్పెషల్ సాంగ్ చేస్తున్నట్లు సమాచారం. వశిష్ట దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మౌనీ తన డ్యాన్స్‌తో వెండితెరపై మెరుపులు మెరిపించబోతోంది. మెగాస్టార్‌తో కలిసి ఆమె వేసే స్టెప్పులు ఈ చిత్రానికే హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర బృందం భావిస్తోంది. మొత్తానికి, మౌనీ రాయ్ ఒకవైపు విడాకుల వార్తలతో అభిమానులను ఆందోళనలో పడేస్తుంటే, మరోవైపు క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## జులై నుంచి సెట్ పైకి

వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్‌గా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. దీంతో ఆయన నుంచి వచ్చే సినిమాల కోసం సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఇయర్ మెగాస్టార్ చిరంజీవి మన శంకర వర ప్రసాద్ గారు చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈయన ఇప్పుడు.. మల్టీస్టారర్ చిత్రాన్ని అనౌన్స్‌చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైన్మెంట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటికే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. కీర్తీ సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ అప్డేట్ వచ్చింది. వచ్చే ఏడాది సంక్రాంతి టార్గెట్‌గా తెరకెక్కబోతున్న ఈ సినిమా షూటింగ్ జులై నుంచి మొదలు కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. ఇక ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ విషయంలో కూడా వార్తలు రాగా.. జీవీ ప్రకాష్ కుమార్ ఫైనల్ అయ్యారు. నవంబర్, లేదా డిసెంబర్ కల్లా టోటల్ షూట్ కంప్లీట్ చేసి 2027 సంక్రాంతికి విడుదల చేయనున్నారు' అని ఓ పోస్ట్ వైరల్‌గా మారింది.






## అర్ధరాత్రి నుంచే సంబరాలు!

జూనియర్ ఎన్టీఆర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నందమూరి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన జూనియర్ ఎన్టీఆర్, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారిన జూనియర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మాస్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఇలాంటి నేపథ్యంలో ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న మూవీపై క్రేజీ అప్డేట్ వచ్చింది.

ఈ నెల 20వ తేదీన జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు ఉంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేసింది. అయితే 19వ తేదీన అర్ధరాత్రి విడుదల చేయనున్నట్లు మరో న్యూస్ వైరల్ గా మారింది. ఈ గ్లింప్స్ మూడు నిమిషాల పాటు ఉంటుందని టాలీవుడ్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. అయితే ఈ గ్లింప్స్ లో జూనియర్ ఎన్టీఆర్ ను చూపిస్తారా? లేక ఏదైనా మ్యాజిక్ చేస్తారా? అనేది చూడాలి. కాగా ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ అనుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణి వసంత్ హీరోయిన్ గా చేయనున్నారు.

## అలంటి వాటికి ఇంకా దూరం..?



అగ్రనటి సమంత రూత్‌ప్రభు రూట్ మార్చారు. ఇన్నాళ్లూ స్టార్ హీరోల పక్కన ఆడిపాడి, స్టార్ హీరోయిన్ అనిపించుకున్న సామ్.. ఇకనుంచి ఆ తరహా సినిమాలు చేయకూడదని నిశ్చయించారట. కథానాయిక ప్రధానంగా ఆమె నటించిన యూ-టర్న్, ఓ బేబీ సినిమాలు బాగా ఆడాయి. త్వరలో 'మా ఇంటి బంగారం' అంటూ మరో లేడీ ఓరియెంటెడ్ కథతో ఆమె రాబోతున్నది.

ఇక నుంచి ఇలాగే కేవలం మహిళా ప్రధాన కథల్లోనే నటించాలని, నటిగా తన ప్రతిభని నిరూపించుకునే అవకాశం ఇలాంటి సినిమాల ద్వారానే ఉంటుందని, స్టార్ హీరోల ప్రాజెక్టుల్లో నటించి, పాటలకే పరిమితం కాలేనని సామ్ భావిస్తున్నారట.

సమంత లాంటి స్టార్.. సోలో సినిమాలు చేసి హిట్లు కొడితే, అది తోటి హీరోయిన్లకు స్ఫూర్తి దాయకమే. కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా కొత్తకథలు వచ్చే అవకాశం కూడా ఉంది. త్వరలో రానున్న 'మా ఇంటి బంగారం' సినిమా ఓ సామాన్య మహిళ ఎదుర్కొనే సవాళ్లు, ఆమె సాధించే విజయాల నేపథ్యంలో ఉంటుందట.

## సత్య - యోగి బాబు నవ్వుల బాంబ్



ప్రెజెంట్ డే టాలీవుడ్, కోలీవుడ్ కామెడీ కింగ్స్ ఇద్దరు ఒకేసారి తెరపై కనిపిస్తే ఆ కిక్కే వేరు! టాలీవుడ్‌లో తనదైన పంచులతో సెపరేట్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న 'సత్య', కోలీవుడ్ స్టార్ కమెడియన్ 'యోగి బాబు' ప్రధాన పాత్రల్లో ఓ క్రేజీ ఎంటర్‌టైనర్ పట్టాలెక్కింది. నాగశౌర్య 'రంగబలి' సినిమాతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు పవన్ బసంశెట్టి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నయవాయు చిత్రాలు, డ్రీమ్ మూవీ మేకర్స్ బ్యానర్లపై ప్రొడక్షన్ నెం.1గా రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను.. నాగార్జున రెడ్డితో కలిసి డైరెక్టర్ పవన్ బసంశెట్టి స్వయంగా నిర్మిస్తుండటం విశేషం.

హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఈ సినిమా లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ముహూర్తపు షాట్‌కు డైరెక్టర్ కిషోర్ తిరుమల క్లాప్ కొట్టగా, మహేష్ బాబు పి. కెమెరా స్విచ్ ఆన్ చేశారు. యంగ్ డైరెక్టర్లు యధువంశీ, సందీప్ రాజ్ మేకర్స్‌కు స్క్రిప్ట్‌ను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం, సత్య -- యోగి బాబులపై కీలక సన్నివేశాల చిత్రీకరణతో నేడు రెగ్యులర్ షూటింగ్‌ను సైతం స్టార్ట్ చేసేశారు.

తన ఫస్ట్ మూవీ 'రంగబలి'లో సత్య కామెడీ ట్రాక్‌తో హైలైట్ చేసిన పవన్ బసంశెట్టి.. ఈసారి సత్య, యోగి బాబుల అద్భుతమైన కామెడీ టైమింగ్‌ను ఫుల్‌గా వాడుకునేలా అదిరిపోయే క్యారెక్టర్స్ డిజైన్ చేశారట. మలయాళ బ్లాక్‌బస్టర్స్‌కు పనిచేసిన బాబ్లు అజు కెమెరామెన్‌గా, పవన్ సిఎచ్ సంగీత దర్శకుడిగా, కామేష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. కంప్లీట్ లాఫ్ రైడ్‌గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని క్రేజీ అప్డేట్స్ త్వరలోనే రానున్నాయి.